కథానిక

గుమాస్తా

శ్రీ బి. విద్యాసాగర్

"ఏమ డీ! కాఫీపొడి అయిపోయింది. తుంటేళకు సరిపడవుంది వందదార కూడా అయిపోవచ్చింది. అ ది కూ డా తీ సు కు రావాలి ఇంకా" అంది భ్యామల అన్నం వడ్డిస్తూ

"హూ! అవేళవేమి! లిస్టు హూర్తిగా చెప్పు! అన్నట్లు యివేళ తారీకు యెంత!" అన్నాడు ఆనందరావు.

ఇవేళ ఏదో తారీకు కదండీ! తెలియనట్లు అడుగుతాడు" అంది భ్యామల నవ్వుతూ

"తెలియక కాదు! నాకు తారీకు జ్ఞానకం వుందో లేదో తెలుసుకు దానని— మన జేబులు నిండుకున్నాయి ఒకటవ తారీఖున జీతం డబ్బులో కాఫీహోటల్‌వాడికి కిరాణా కొట్టువాడికి బాకీలు తీర్చివేసి నీళ్ళ బిల్లు ఎలక్ట్రిక్ బిల్లుకట్టాక ఇఱవయిదులకు పనిమనిషికి జీతం యిచ్చాక మిగిలేవి కొద్ది రూపాయలు మాత్రమే! అ డబ్బులేవో మనం మొదటివారంలోనే వూడేశాము. ఇప్పుడు మనకు అప్పు యెవరిస్తారా అని క్రొత్తవాడిని పెడకడమే కర్తవ్యం!" అన్నాడు నవ్వుతూ.

"కాదిండి! ఏమిచేస్తాను! ఎంత పొదుపుగా అప్పులు చేస్తున్నా వచ్చే జీతం చాలడం లేదు పినిమాలకు వెళ్ళడం బాధావరకు తంచాయి అనవసరం అప్పులు యేమీ చేయడం లేదు ఈ నెల పని మనిషిని మాన్పించి యావత్తుపనినేనుచేసుకుంటున్నాను ఈ నెల గడ్డలు కూడా ఇ ట్లోనే వుతుకుతున్నాను ఇ తకంటే పొదుపు నేనేమి చేయగలను చెప్పండి"

నిన్నునేను యేమి అనడంలేదుభ్యామలా కూగవంతుడు అటు ధనిక వరానికివె దకుండా ఇంటు బీదవాళ్ళతో కలసిపోకుండా వుండే మధ్య తరగతి జీవులు బాలను సృష్టించాడు మనలాంటి వారి పరిస్థితి త్రిశంకు స్వర్గం లాంటిది "

"ఏమండోయ్! కబుర్లలో మీకు ఆఫీసు టైమ్ అవుతున్నది త్వరగా కా ని వ్వం డి మీ భోజనం! ఆలస్యంగావెళ్తే మీ క్యాజుయల్ లీవు తగ్గిస్తారేమో!

పరవాలేదులే! బస్సు వెంటనే దొరికితే టైమ్‌కు చేరుకోగలను అని లోజనం ముగించి చేతులు కడుక్కుని గబగబా డ్రెస్సు వేసుకున్నాడు పర్సు తీసి జేబులో వేసుకోబోతూ ఏదు నయాపైసలు వున్న ఈ పర్సు తీసుకువెళ్ళకపోతేనేమి అనుకుని వెంటనే మళ్ళీ ఈ డబ్బులో ఒక కాగ్దుకొని నా న్న డి డబ్బు కొద్దిగా పంపమని పుత్తరం వ్రాయ వచ్చునని జ్ఞానకమువచ్చి పర్సు జేబులో వేసుకున్నాడు బస్‌స్టాండుకువెళ్తూ వొ క పా రి జేబులు తడుముకున్నాడు బస్‌పాస్ యేదీ లేదు తన పరధ్యాన్నంలో బస్‌పాస్ మర్చిపోయాడు గబగబా వడుగెత్తుకుంటూ యింటికి వచ్చి భ్యామలను కేకేసి పెట్టెలోవున్న బస్ పాస్ రిసీయిమ్మని అడిగాడు ఈ పాస్ లేకపోతే బస్సులో డబ్బులు అడుగుతాడు కాను అప్పుడు తెల్లమొహం వేయాలి

ఈపాస్ పుణ్యమా అని జేబులో డబ్బువున్నా లేకపోయినా హాయిగా ఆ ఫీసుకు బస్సులో వెళ్ళివస్తున్నాడు ఒకటవ తారీఖునే ఈ పాస్ కొనుక్కుంటున్నాడు కనుకగానీ లేకపోతే రోజూడబ్బులిచ్చి బస్సులోప్రయాణం చేయాలంటే పదోతారీకు తర్వాత పనక్ నగర్‌నుంచి పెద్దపేరయిట్‌కు పాదయాత్ర చేసి, ఎన్నిమైళ్ళు దూరంవుందో కొలిచి చూడవలసివచ్చేది అలాగే అయ్యవు పుణ్యమా అని టిఫిన్ తిని కాస్త కాఫీగొంతులో పోసుకుంటున్నాడు. లేకపోతే నిరాహారదీక్ష వంటిది అనుకువరుస్తూ కాంటీన్‌లో మంచినీళ్ళు త్రాగి కడుపు నింపుకోవలసి వచ్చేది.

ఆనందరావు హడావుడిగా పాస్ తీసుకుని బస్సుస్టాండుకి పడుగెత్తాడు బస్సు అప్పుడే బయలుదేరబోతు పే వేగం హెచ్చి చి రొప్పుకుంటూవెళ్ళి బస్ యెక్కాడు ఆఫీసుకు వెళ్ళి సైళ్ళ సముద్రంలో ఈత మొదలు పెట్టిన పావుగంటలోనే ఇంట్రోకు "సీ. యస్ పిలుస్తున్నారండి!" అంటూ వచ్చాడు వెదవ పీనుగ! అని తనలో విసుక్కున్నాడు ఇంట్రోకు మీద కాని తర్వాత జాలివడ్డాడు వాడిమీద విసుక్కోవడం దేనికి! వాడూ తనలాంటి విధ్యార్థుడేకదా!

రాత్రనుడు వుండే గుహలోనికి ప్రవేశించి నట్లు చిక్కుచిక్కుమంటూ విత్తరుమూపులు దూస్తూఆనందరావుఆఫీసర్ గదిలోకివెళ్ళి ఆయన వర్ణించినవన్నీ వాణిజం పుచు కుని ఆయన వేసినఅక్షరాలు తలమీదబడ్డాయి "ఈపేపరంపిస్తా నండీ! అంటూ యేదో గొణిగి గదిలో నుంచి బయటపడ్డాడు రిమైండర్స్ వేయవలసిన పైళ్ళు చాలా వున్నాయి!

ఏదో పొరబాటున వొక పైలు అడుగున పడిపోయి తాను గమనించకపోతే తమ చాల అజాగ్రత్తగా వున్నట్లు. తమ పరిగా పని చేయడంలేదని ఆరోపించడం ఆనందరావుకు బాధకలిగించింది కాని వెంటనేసమాధానపరచుకున్నాడు 'ఇలాంటి చిన్నవాటికి బాధ పడితే మనం అసలు పనిచేయలేము' అని తనలో అనుకున్నాడు తమ యేబే ఒక పైలు విషయంలో అశ్రద్ధ చేసినందుకు పెద వువ్యాపం ఆఫీసరునుంచి వినవలసి వచ్చిందే మరి తన కలపు మంజూరుకు సంబంధించినపైలు అయోమయ పరిస్థితిలో పడివుంటే అడిగేవాళ్ల లేరు మూడు నెలల క్రితం తాను అ ర్జ ం టు గా స్వగ్రామం క్యాజువల్ లీవు పెటి వెళ్ళి కారణాంతరాలవలన కలపు పొడిగిస్తే అ కలపు ఇంతవరకూ మంజూరు లేదు అది గ్రాంట్ అయేవరకు కలపు కాలంనాటి జీతం చేతికి రాదు.

ఆనందరావు ఆఫీసర్ అడిగిన పైల్సు జయటకు తీసి గబగబా నోట్ వ్రాసి నూపరింటెండెంట్ టేబుల్‌మీద పెట్టాడు ఆ పూపులో అయిదారు పైల్సు గబగబా గీకేశాడు మధ్యలో వొకపాపరి సూపరింటెండెంట్ వంకరించాడు

"మిస్టర్ ఆనందరావు, వన్‌మినిట్!" అంటూ దగ్గరకు రమ్మని సైగ్గా చేశాడు. ఆనందరావు దగరకు వెళ్ళాక రహస్యంగా మీ దగర వొక మని రూపాయిలు వుంటే చూడండి రేపు పప్పుకు యి చ్చే స్తా ను అన్నాడు నూపరింటెండెంట్ ఆఫీసు విషయాలు మాట్లాడటానికి పిలిచాడనుకున్న ఆనందరావు ఆశ్చర్యపోయి వారి ఎనేనే మిమ్మల్ని అడుగుదామనుకున్నాను అన్నాడు.

"అయితే లేదా యేమిటి! మీ పాదర్ డ గ ర నుంచి డబ్బు తెప్పించుకోవడం లేదా ఇప్పుడు!

"లేదండీ! ప్రతినెలా తెప్పించుకోవాలంటే నాకే బాధగావుంది మాది గంపెడు సంపారం ఆయన కొచ్చే జీతంలో మిగిల్చి నాకూ కూడా పంపాలంటే. మా నాన్నగారికూడా కష్టమే అప్పటికి రెండు పిలల్కితం జీతం పూర్తిగా రాలేదని వ్రాస్తే వొక యాభై పంపాడు "

"నాకు క్రిందటినెల గెస్టువచ్చి వుండటం వలన డబ్బంతా అర యిపోయి అప్పులు చేయవలసి వచ్చింది. అని తిప్పుకునే అప్పటికి ఈ నెలయిబ్బందిఅయిపోయింది" అంటూనన కష్టసుఖాలు చెప్పుకున్నాడు సూపరింటెండెంట్ పరందామయ్య

అవునులెండి! ఎంతడబ్బు చాలదులేదు ఈ రోజుల్లో అందులో అతిథులు యిదరు వచ్చి వొక నె లలో జా లు పు న్నా ర ం టే పరిస్థితి తలక్రిందు అవుతుంది. రూపాయకు విలువ లేదనుండీ! పావలాతో హోటల్లో కడుపునిండాతిని కాఫీ త్రాగేవాళ్ళు పూర్వకాలంవాళ్ళు! ఇప్పుడు అ ర్ధ రూ పా యి తో ఒక రేకులా జీ చిన్న పెనరట్టు ఒక అరకప్పు కాఫీ వస్తుంది. ఈ రెండింటితో యెలాగు కడుపునిండదు."

ఈమధ్య అన్నిధరలూ పె రి గి పో యా యేమే! మూడురూపాయలతో ప్యాంటు వడ్డుకుట్టి చుకునే వాడిని నా కాలేజీరోజుల్లో ఇప్పుడు మూడురూపాయలు వొక్క ప్యాంటు కుట్టించడానికి చాలదు నాజూకుగా (త్రి-ఫిట్టీ) అని చెపుతాడు టెయిలర్స్" అంటూ నవ్వాడు పరందామయ్య

ఎవరికి అని అర్థంలేదు డీ! రోజుల అలాంటివి! అ న్న దరలూ పెరిగిపోతున్నాయి మన జీతాలు పెరగడంలేదుగానీ" అన్నాడు ఆనందరావు

మీ లీవ్ బాలరి" విషయం యేమయ్యింది?"

"ఏమవుతు ఈ రోజా పైనాన్స్ డిపార్టుమెంటు చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నాను! ఈ మధ్యనే బిల్లువెళ్ళింది. ఇంకా ప్యాసయి తిరిగి రాలేదు"

ఇంత ఆలస్యం యెందుకయిందిరా"

ఏమి చెప్పమంటాడు! నేను కలపు పొదిగిందడం నాది పెద్ద పొరబాటు పోపీ పొదిగించినా త్వరగా గ్రాంటు అయినా బాగుండేది! ఇ క్కడ సుం చి రధం కదలడానికి కొంత ఆలస్యం! అప్పైన పై నా మ్ము దిపార్టుమెంటు నుండి సర్వీసు రిజిష్టర్ వచ్చిందంటూ పైలు మళ్ళీ తిరిగిరావటం, మన దిపార్టుమెంటు వాళ్ళు సర్వీసు రిజిష్టర్ మీ దగరనే వుందంటూ త్రిప్పి కొట్టడం. ఈ బంతులాటలో పైలు తిరుగుతోంది."

"ఎన్నాళ్లు యిలా"

"మొత్తానికి దగ్గర వుంది సర్వీసు రికార్డు వెరికిబయటకు తీయించి ఈమధ్యనే క్లర్కువి ప్రతిమాలుకుని బిల్లు తయారు చే యిం చి పంపించాము ఇక ప్యాసయితే అప్పటికి నా జీతం వస్తుంది."

'కలవుపెట్టదలచుకుంటే ముందే గ్రాంటు చేయించుకుని అప్పుడు కలపుమీద వెళ్ళడం మంచిది లేకపోతే యిబ్బందే"

అన దరావు ఎళ్ళి సీట్‌లోవచ్చి కూర్చున్నాడు రెండున్నర దాకా పనిచేశాక ఆకలి వేసి హోటల్‌కి వెళ్ళాడు హోటల్‌కి వెళ్ళాక ఆకలేస్తున్నది కనుక మసాలా దోసెతిందామనుకుని మళ్ళీ యెందుకులే అని పనస్సుకు కళ్ళెంవేసుకుని ఆకలిని నీళ్ళతో హరించేసి ఇడీ కాఫీతో సరిపెట్టుకున్నాడు మసాలాదోసె స్వీట్స్ లాంటివి రోజూ దిట్టంగాతింటే డబ్బు వె చటనే యివ్వనక్కర లేదు కనుక) పట్టు తారీఖు జీతం అ తా అయ్యాడుకు యిచ్చి నమస్కారం పెట్టాలి

హోటల్‌లోనుంచి బయటకు వచ్చాక పర్సులో ఏడు నయాపైసలు వున్నాయని జ్ఞానకం వచ్చింది పోషాఫీసుకు వెళ్ళి అరున యా పై స లతో కార్డు కొనుక్కొని తండ్రికి యన్ వో యన్ కొద్దిడాబికి వుపక్రమించాడు కార్డుఅయితే కొన్నాడు కా వి తండ్రికి పుత్తరం వ్రాయడానికి సిగుచేసింది లోగడ అయిదు పది, పదిహేనువంపించమని పుత్తరాలు వ్రాసి తండ్రిని బాధపెట్టి డబ్బు తెప్పించుకుని అవసరాలు తీర్చుకున్నాడు ఒక్కొక్కసారి 20 రూపాయలు కూ డా తెప్పించుకున్నాడు బదా ప్ర తి నె లా తను ఉద్యోగంచేస్తూ కూడా కాలేజి విద్యార్థిలాగా తండ్రివద్ద నుంచి డబ్బు తెప్పించుకోవడం నామర్దాగావుంది అయిన మాత్రం యెక్కడ నుంచి తెస్తాడు చేసే టీచర్ వుద్యోగంలో జీతంలో యేమి మిగుదుతుంది! అప్పటికే ట్యూషన్లు చెప్పి అయిన కూడ అవస్థ పడుతున్నాడు తమ్ముళ్ళు స్కూలులో చదువుకుంటున్నారు. తనకు కూడా డబ్బు సంపాదించ డే. అయినకూ బాధగానే వుంటుంది. అయినా తప్పదు! తన కలపు జీతం వచ్చే టప్పటికి మరో పుష్కరం పట్టేట్టయితే ఈ లోగా బాధపడాలి

'లావొక్కింతయులేదు అంటూ గజేంద్రుడు నంతోషించి పెక్షన్‌కువెళ్ళి తన పనిలో మళ్ళీ నిమగ్నుడయాడు

సాయంత్రం 4 30 గంటలకు సూపరింటెండెంట్ ఒకసారి పైనాన్సు డి పార్టుమెంటుకు వెళ్ళి వస్తానని చెప్పి రైవరర్ నానికి వెళ్తున్న శకుడు మనస్సులో భగవంతుని ధ్యాన్న చేసినట్లు బిల్లు యీ వే ళ అయినా వస్తే బాగుండునను కుంటూ వెళ్లాడు రాలేదని తెలిసింది.

ఆడుగుబలదాకా పనిచేశాక బస్‌యెక్కి నపన్ నగర్ చేరుకున్నాడు బస్సు దిగగానే కాఫీహౌసికంగి జ్ఞానక వచ్చి పెంటనే వొక షాప్‌కువెళ్ళి కాఫీపొడి పందదారతీసుకున్నాడు

ఇర్త చేతిలోని పొటాలదూసి భ్యామల దాలా సంతోషించింది ఆయన కొనుక్కుని వచ్చాడు కనుక పరిపోయిందిగానీ. లేకపోతే రేపు ప్రొద్దున అప్పు ఎవరు యిస్తారా అ టూ దిన్న గిన్నె పుచ్చుకుని తిరగవలసివచ్చేది రాంగానే ఇర్తకు మంచి నీళ్ళు యిచ్చి-

అ జీతం యీవేళ వచ్చిందా! ఏమిటి! అంది

"లేదు ముద్దియెత్తాను అన్నాడునవ్వుతూ కాస్త చీకటినర్తాక మల్లెపూలు అమ్మకానికి వస్తే కొనుక్కుందామనుకొని కూడా 'ఎందుకులే అని నేనాపాతంతో భ్యామల మనస్సును సమాధాన పరచుకుంది

రెండురోజులు గడిచాయి ఆవేళ ఆనందరావు సర్వదినం; అతని కలపుజీతం అతని చేతికి వచ్చింది వెంటనే అప్పులు తీర్చేశాడు. గతేడుదు మొదలు నోటినుంచి విడిపడ్డట్లు యిన్నాళ్ళకు అతని కలపుజీతం బిల్లుకు మోక్షం కలిగింది

ఆనందరావు సన్మానం పొందిన కవిశేఖరుని లాగా కొన్నోట్లతేడాతో గెలిచిన రాజనకళ్ళుని లాగా విళ్ళను కొనుక్కోవడానికి అణా సంపాదించుకున్న శుంఠవాడిలాగా ఎం తో సంతోషించాడు

పాయంత్రం ఆఫీసు నుంచి బయటకు రాగానే భ్యామకు ఒక చీర కొనిపెడదామని ఆలోచన కలగి బజారులో తనకు నచ్చిన చీర వొకటి కొన్నాడు. మిఠాయి దుకాణంలో స్వీట్స్ పాకెట్ ఒకటి తీసుకున్నాడు ఆ రెండు పొట్లాలతో ఎటయ గర్వంతో బస్సు యెక్కి యింటికి చేరుకున్నాడు.

భ్యామల ఆశ్చర్య చాలా సంతోషించింది మీకు చాలా మ చివారండి! నేను అడగకుండానే నాకు చీర తీసుకు వచ్చారు అంది

"నువ్వు చెప్పకపోలేనా నాకు నీ పరిస్థితి తెలియదా! చిరిగిన చీరలతో యెన్నాళ్ళు కాలక్షేపం చేస్తావు! నీ డుర్దశ కొద్ది నాకు యస్ డి సి వి పెళ్ళి చేసుకున్నావు" అంటూ డుమాటలో కళ్ళు తుడుచుకున్నాడు

తన్నూ! ఊరుకోండి! నాకు యేమి లోప్పు జరిగిందా మీకు యెప్పుడూ బాధపడకపోతే అ టూ నవ్వింది. ఆ నవ్వుకు ఆనందరావు కరి పోయాడు ఆ సంతోషంలో నీనిమా చూసి చాలారోజులు అయిందిగా! రేపు ఆదివారం మూ గ మ న మ డా" చూడటానికి వెళ్దాము సరేనా!" అన్నాడు

మాగ మనసులు! అంటూ తనలో నవ్వుకు ది భ్యామల —

న్యూటన్ - ఐన్‌స్టీన్ - నార్లికర్

హకీమ్: నార్లికన్‌లు కలిసి ప్రతిపాదించిన కొత్త గురుత్వాకర్షణ సిద్ధాంతం శాస్త్ర జ్ఞాన ప్రపంచంలో పెద్ద సంచలనం కలిగించింది

నార్లికర్ ప్రస్తుతం భారతదేశ లో పర్యటిస్తున్నారు మన దేశంలోని శాస్త్రజ్ఞులు కూడా ఈసిద్ధాంతం పట్ల విశేషాసక్తి ప్రదర్శిస్తున్నారు

ఈ సిద్ధాం తం విశ్వతను గ్రహించాలంటే న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతంతోనూ ఐన్‌స్టీన్ పాపేక్ష సిద్ధాంతంతోనూ, ఈనూతన సిద్ధాంతాన్ని పోల్చి చూడాలి

రెండు పదార్థాల మధ్యగల ఆకర్షణ ఆ పదార్థాల పరిమాణానికి అనుగుణంగానూ పదార్థాల మధ్యగల దూరానికి రెండింతలు ప్రతిగుణంగానూ — ఉంటుందని న్యూటన్ సిద్ధాంతం

ఆపిల్‌పండు భూమిమీద పడటానికికారణం. భూమికి అపారమైన పరిమాణం ఉన్నందున ఆపిల్‌ఎందును తన వైపు ఆకర్షి చుకోవటమేనని న్యూటన్ తన సుప్రసిద్ధమైన ఉదాహరణలో తెలియజేశాడు

ఒక పదార్థం భూమినుంచి దూరమైనకొద్దీ ఆ పదార్థంబరువు తగుకూ ఉంటుందని కాని పరిమాణం మాత్రం మారదని న్యూటన్ ప్రతిపాదించాడు పరిమాణం పదార్థంయొక్క మూలలక్షణమని న్యూటన్ వాదన

ఐన్‌స్టీన్ ఈప్రతిపాదనను త్రోసిపుచ్చాడు పరిమాణము శక్తి పరస్పరాధీనములని ఐన్‌స్టీన్ ప్రతిపాదించాడు ఈ రెండికీ ఒక విద్దిష్టమైన సంబంధ మున్నది

ఒకపదార్థము, కాంతి తరంగవేగంతో పయనిస్తున్నప్పుడు దానిపరిమాణంలో స్పష్టమైన పెరుగుదల కనిపిస్తుంది (అణు విచ్ఛిత్తి సమయంలో మూలపదార్థాలకు చెందిన అణువులు కాంతితరంగ వేగాన్ని అందుకోగలవు)

పై సూత్రీకరణ పరిశోధనలద్వారా రుజువైంది పరిమాణం పదార్థానికి ఒకకొంతఅనీ శక్తి గతికి కొంత అనీ రుజువైంది పదార్థానికి, గతికి గల అవినాభావ సంబంధాన్ని ఐన్‌స్టీ నిరూపించాడు

గురుత్వాకర్షణ పదార్థ యొక్క లక్షణం కాదనీ దేశకాలబద్ధమైన పదార్థంలో ఏర్పడే ప్రకంపన అని ఐన్‌స్టీన్ నిరూపించాడు ఇదే ఐన్‌స్టీన్ పాపేక్ష సిద్ధాంతం.

దేశ కాలములకు గల పరస్పరాధీనానికి గతిశీలమైన పదార్థానికి పై రెంటికీ గల సంబంధాన్ని పాపేక్ష సిద్ధాంతం తెలియజేస్తుంది

కాంతి తరంగ వేగంతో ఒక వస్తువు కదులుతుంటే ఆ వస్తువు దైర్ఘ్యం స్థితిలో ఉన్నప్పటి కంటె తగ్గుతుంది.

కాలం కూడా మార్పులేనిదికాదు వేగం హెచ్చినకొద్దీ కాలపరిమితి తగుకూ ఉంటుంది

అణువిచ్ఛిత్తి సమయ లో ఏర్పడే మేసన్-పరమాణువు జీవితం అతి స్వల్ప కాలం మాత్రమే కాని మేసన్ తలన వేగం పెరిగితే జీవితకాలమూ పెరుగుతుంది.

దేశకాలములు విడి విడిగాకాక విడదీయరాని పరస్పరాధీనతలో మార్పు చెందుతూ వుంటాయి ఈ రెంటినీ విభజించి పరిశీలించడం సాధ్య కాదు కనుకనే కాలము, నాలుగవ కొలతగా రూపొందుతుంది (పొడుగు వెడల్పు ఎత్తు మిగతా మూడు కొలతలు)

దేశకాలముల - లక్షణాలు పదార్థ పరిమాణముల ఉనికిపిట్టకూడా నిర్ణయింపబడతాయని పాపేక్ష సిద్ధాంతం నిరూపించింది

బ్రహ్మాండమైన పరిమాణాన్ని విపరీతమైన గురుత్వాకర్షణను కలిగిన వస్తువులు సమీప దేశములో మార్పును పదార్థ విజ్ఞాన పరిశోధనలో వక్రీకరణను కలిగిస్తాయి కాలవేగం మందగిస్తుంది

దేశకాలములను గురించి మనకు సాధారణంగా ఉండే భావాలకు పాపేక్ష సిద్ధాంత తెలియజేసేభావాలు విరుద్ధమైనవిగా తోడవచ్చు కాని శాస్త్రీయ పరిశోధనలు వీటన్నిటినీ రుజువు చేశాయి

ఇక హోయల్ - నార్లికర్ సిద్ధాంత ప్రత్యేకత ఏమ టే ఒక వస్తువుపై ప్రయోగించబడే ఆకర్షణ సమీపవస్తువు సమపరించే గాక విశ్వాంతరాళంలోని అన్ని వస్తువుల సమపరిచి. ఉంటుంది

చెరుమీదనుండి ఆపిల్ పండు భూమిమీద పడుతున్నప్పుడు భూమి ఆకరణ మాత్రమేగాక సూర్యుని ఆకర్షణ ఇతర గ్రహాల ఆకర్షణ విశ్వంలోనిఅన్నిఇతరవస్తువుల ఆకర్షణ ఇవన్నీ ఆపిల్ పండుమీద పని చేస్తూనే ఉన్నాయి కనుక ఆపిల్ పండు భూమిమీద పడటం ఎంత సహజమో భూమికి దూరంగా ఆకర్షింపబడటం అంత సహజంగానే జరగవచ్చు

న్యూటన్ పై అవకాశాన్ని తీసివేయలేదు కారణ సముచ్చయాన్ని గుర్తించలేదు ఆ లోపాన్ని హోయల్ నార్లికర్ సిద్ధాంతం సవరించింది ఇలా చేయటంద్వారా తెలిసో తెలియకో హోయల్ నార్లికర్‌లు విశ్వాంతరాళంలోని ప్రతి వస్తువూ పరస్పరాధీనమై ఉంది అనే సూత్రాన్ని ఆమోదించారు

ఈ సూత్రం మార్క్సిస్టు గతి శా స్త్రి క భౌతికవాదానికి మూలం.

విశ్వాంతరాళం నిత్యపరిణామశీలం పరస్పరాధీనమైన సమ్యక్ గోళం

ఇందులోని అన్ని వస్తువులు పరిణామాలు తమకుతామై విడి విడిగా కాక, పరస్పరాధీనములై ప్రవర్తమానాలౌతాయి, ప్రతి వస్తువు ఇతర అన్ని వస్తువుల మీద తన ప్రభావాన్ని కలిగిస్తుంది ఇతర అన్ని వస్తువుల ప్రభావం ప్రతి ఒక్క వస్తువుమీద పడుతూ ఉంటుంది.

శాస్త్రవిజ్ఞానంలో పై సూత్రానికెన్నో ఉదాహరణలు మనకు లభిస్తాయి.

ఎలెక్ట్రాన్లు ప్రోటానుల న్యూట్రాన్లు పరస్పరం ప్రతిదర్యనుపొ ది. పరమాణువులు పరస్పరాణువులు పరస్పర ప్రతిదర్యద్వారా అణుసమాన ధరిస్తున్నాయి అణువులుతిరిగి దృశ్యమానవస్తురూపంధరిస్తున్నాయి

దృశ్యమాన వస్తువుల పరస్పరప్రతిదర్యను శాస్త్ర విజ్ఞానం ప్రయోగాత్మకంగానే నిరూపిస్తున్నది.

పరస్పరాధీనత ప్రతిదర్యతా విశ్వాంతరాళ మంతా ఒకటి.

కనుక ఒక వస్తువును గురి చి పాకల్యంగా గ్రహించాలంటే ఆ వస్తువును గురించి అన్ని అంశాలను పరిశీలించాలి. తత్ఫిన్నాన్ని పరస్పరాధీన శీలమైన సమ్యక్ గోళంగా గుర్తిం అధ్యయనం చేయాలి ఇట్టి పరిశీలన శాస్త్రజ్ఞులకు తత్వపరిశీలకులకు అత్యవసరం.

ఇది గతిశాస్త్రిక భౌతికవాదంలోని మూల సూత్రం

ఈ మూలసూ త్రాన్ని హోయల్ నార్లికర్ గారలు తమ పరిశోధనలద్వారా నిరూపించారు

(న్యూయేజ్ మార్చి 14 సంచిక నుండి)

విజ్ఞాన సర్వస్వము-ఉపయోగములు

తెలుగు భాషానమితివారు విజ్ఞాన సర్వస్వం 8 9 10 సంపుటాలను ఆవిష్కరించుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాం

"విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్ అని ఉపనిషద్వాక్యము విజ్ఞానము బ్రహ్మ స్వరూపము బ్రహ్మ విషయమున ప్రయుక్తములగు విశేషణము లన్ని యు విజ్ఞానమునకుకూడ నన్వయించును అని అనంతమైనది అట్టి విజ్ఞానము నంతను ఒక్కచోగూర్చి అందరికి నందు పాటులోనికి తెచ్చుట కష్ట సాధ్యమైన కార్యము అయ్యును ఆ విషయమున ప్రయత్నములు అనాది కాలము నుండియు సాగుతునే యున్నవి అ ప్రయత్నముల ఫలరూపములే విజ్ఞాన సర్వస్వములు

నిర్వచనము

విజ్ఞాన సర్వస్వమనగా విజ్ఞానము యొక్క సర్వసారము లేక విజ్ఞాన మనేది సర్వసంబంధయని యర్థము దీనిని ఐరోపీయ సమాసముగా గ్రహించి విజ్ఞానము యొక్క సర్వసారమునకాక విజ్ఞాన రూపమైన సర్వ సంబంధగ్ర థమని అర్థము చెప్ప వచ్చును ఇది ఆంగ్లమునందలి 'ఎన్‌సైక్లోపీడియా' అను పద మునకు సమానార్థకముగా వాడ బడుచున్నది ఈ పదమునకు మూలము 'ఎన్‌సైక్లో పైడియా' అను గ్రీకు భాషాపదము దీనికి విజ్ఞానవలయ మని వ్యుత్పత్త్యర్థము (Cycle of learning సామాన్య శాస్త్ర విద్యా కళామతో గూడిన విజ్ఞాన మనియు వృత్తి విద్యలకు పూర్వము సంపాదింపవలసిన సామాన్య విజ్ఞానమనియు విమంటువులు దీని కర్థము వివరించుచున్నవి భావరూపమైన కేవల విజ్ఞానమునకు బదులు క్రమముగా దీని కట్టి విజ్ఞానమును మాటవిచ్చు గ్రంథమను పర్యాయపదమనది ఇది ఇప్పుడు ప్రపంచమునందలి సర్వ విజ్ఞాన శాఖల సమగ్ర సారాంశము ప్రపంచ గ్రంథమను నర్థమున వాడబడుచున్నది విజ్ఞాన సర్వస్వమను పదమునకు తూడ పి యర్థమునే చెప్పవలయును

విజ్ఞాన సర్వస్వ చరిత్ర

ఈ విజ్ఞాన సర్వస్వములు తొలుత ఏక కర్తృకములుగనే యుండెడివి. గ్రీసుదేశమున విజ్ఞానము పూర్వ విజ్ఞానము కంటె విస్తృతకరమైయున్నది. కాల గమనంతో జ్ఞానము కూడ క్రమక్రమముగా పెరుగుచుండుటయే యిందుకు కారణము అందువే ఇప్పుడు విజ్ఞానము నంతను ఒక్కచో కూర్చు యత్నించుట అనందముగా గోచరించును అందు చే సామాన్య విజ్ఞాన సర్వస్వములలో ఎల్ల విషయములను గూర్చి తెలియవచ్చిన విజ్ఞాన సమూహ లో ముఖ్యాంశములను మాత్రమే నేకరించుటకు వీలౌండును అ యా విషయములలో ప్రత్యేక పరిశ్రమచేయు వారందు ప్రత్యేకంగా రచింపబడిన ఆధార గ్రంథములను పరిశీలించి అధిక విజ్ఞానమును పొందుచుండవలయును విజ్ఞాన సర్వస్వములు సామాన్యులకన్ని విషయములను గూర్చి సాధారణ విజ్ఞానమును గలిగించుటకు వనికి వచ్చును

విజ్ఞానసర్వస్వము-రకములు

విజ్ఞాన సర్వస్వములు వక్తలు తమకు కావలసిన విషయము లెచ్చటనున్నవో సులభముగా తెలిసికొనుటకు వీలుగా నిర్మింపబడవలయును లేనిచో అ విషయము లెచ్చటనున్నవో తెలిసికొనుటయుదే చాల సమయము వ్యర్థమైపోవును తొలుత అజ్ఞాన సర్వస్వములలో విషయానుక్రమముకాని వర్ణానుక్రమముగాదిస్థాపింపబడియు డక పోవుటచే పాఠకులిట్టి శ్రేళమునకు గురియగుచుండిరి అందుచే ఇప్పటి విజ్ఞాన సర్వస్వములలో అక్షరానుక్రమము కాని అక్షరానుక్రమముతో కూడిన విషయానుక్రమము కాని స్థాపింపబడుచున్నది అందక్షరానుక్రమ విధానము మూడు రకములుగా నుండును ఒక్కొక్క అక్షరమునకు అవశ్యకమునుబట్టి రెండుమూడు పంపుటయు దగిన గ్రంథములే యైనను వానికి ఏన్ సైక్లోపీడియా అను నామము మాత్రమొసంగబడి యుండలేదు హెన్రిక్ అప్‌డైక్ 1588-1688 అనునతడే బేనెట్ నివాసియైన రైగల్ బరను నతడే అ పదమును తమ రచనలకు తొడుదొర్తు వాడియుండిరని తెలియవచ్చునది కాలక్రమమున ఏకైక కర్తృకములైన యీ గ్రంథములు విజ్ఞాన వైవిధ్యమును బట్టి బహుకర్తృకములగుట సంభవించినది క్రీ శ 1718 శతాబ్దులలో ఆంగ్లమున జాన్ హారిస్ రచించిన 'లెక్సికన్ టెక్నికమ్' అ సు న ది ఆపరికార్తామలో విజ్ఞాన సర్వస్వమని చెప్పదగియున్నది తరువాత నా లాపో విషయములైన విజ్ఞాన సర్వస్వము అనేకములు నిర్మింపబడినవి.

ప్రాచ్యవిజ్ఞాన సర్వస్వములు

ప్రాచ్య దేశస్తులలో విజ్ఞాన సర్వస్వ విషయమున తొలుత ప్రయత్నము చేసినవారు చైనీయులని చెప్పవచ్చును క్రీ శ 14 వ శతాబ్దిలో నిర్మింపబడిన ఒక విజ్ఞాన సర్వస్వమున 5020 సంపుటములును 16వ శతాబ్దిలో నిర్మింపబడిన మరొక విజ్ఞాన సర్వస్వమున 11000 సంపుటములును గలవని తెలియచున్నది దీనినిబట్టి యవి పరిమాణ విషయమున విరర విజ్ఞాన సర్వస్వములకంటె విస్తృతతరములుగా కన్పట్టుచున్నవి భారతదేశమున యీ శతాబ్దిలోనే పలు దేశ భాషలలో విజ్ఞానసర్వస్వములు ప్రకటితము అగుచున్నవి సంస్కృతమున మహామహోపాధ్యాయ పరవస్తు రంగాచార్యులు వారొక విజ్ఞాన సర్వస్వమును నిర్మించియు కీరట కాని దాని ప్రకటిస్పదు అర్థములగుట లేదు

అరంతకాలమున విజ్ఞాన సర్వస్వములను నిఘంటువులను పేరనే పిల్చుచుండేవారు కాని నిఘంటువులకును విజ్ఞాన సర్వస్వములకును స్వరూప స్వభావములందు విశేషమైన తారతమ్యమున్నది. నిఘంటువులు శబ్దములను నిర్వచించినవానికి పద అర్థములుమాత్ర మొసంగును విజ్ఞాన సర్వస్వములట్లుగాక అయా పదములచేనూహింపబడు విషయమునంతనువివరించి వానినిగురి చిన సర్వవిజ్ఞానమును చూడ వచ్చును అనగా నిఘంటువులు పదములను మాత్రము వివరించు విజ్ఞాన సర్వస్వములు పదములు వేనికి సంజ్ఞలో యా వ స్తు వు ల స్వరూప స్వభావములను వివరించునని భావం

విజ్ఞాన సర్వస్వ నిర్మాణమందలి శ్లేళమున పూర్వమునకును ఇప్పటికిని చాల వ్యత్యాసమున్నది ప్రపంచమును గూర్చియు ఇందలి వస్తువులను గూర్చియు ఇప్పుడు తెలియవచ్చు నంది. విజ్ఞాన మీ గ్రంథములన్నింటియందు చెల్లాచెదరై యుండుటచే జిజ్ఞాసువులు దానిని పొందుట దుష్కరమైనది ఆ విజ్ఞానమునం తను స్వాధీనము చేసికొనుటెట్లను సమస్యకు విజ్ఞాన సర్వస్వముకంటె ప్రశస్తవంత మయిన పరిష్కార సాధన మింకొకటిలేదు. ఈ విషయమునే ఆలెగ్జాండ్రో 1713-84 ప్రాంచి విజ్ఞాన సర్వస్వమన కుపీడ్రామతము వ్రాయుచు ఇట్లు నుడివియున్నాడు తూర్పుమున వ్రాసిర్దమైపోయిన విజ్ఞానము నొక్కచో సేకరించి సమకాలికులగు తోడి మానవులకు దాని సాధారణ విధానమును బోధపరచుటయే కాక మన తరువాత భూమిపై నివసింపబోవు వార